విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 6 జనవరి 2024 8పేజీలు

---- స్వచ్ఛ సర్వేక్షణ్లో ----

తిరుపతికి నేషనల్ అవార్డ్

- కమిషనర్ హరిత

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కి స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా జాతీయస్థాయిలో అవార్డ్ రావడం జరిగిందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో జరిగిన పోటీలలో తిరుపతి జాతీయస్థాయిలో అవార్డు పొందిందని, ఈ నెల 11వ తేదీ డిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డ్ అందుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవార్డ్ రావడానికి ముఖ్యంగా తిరుపతి నగర ప్రజల సహకారం ఎంతో ఉపయోగ పడిందని, మరోవైపు మునిసిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది పని తీరు వలన, ఇంకో వైపు కౌన్సిల్ సహకారం వలన, అదేవిధంగా నగరపాలక సంస్థ సిబ్బంది, అధికారుల సహకారంతో ముందుకు వెల్లడం జరిగిందని, వీరందరికి ప్రత్యేక అభినందనలని కమిషనర్ హరిత తెలిపారు.

సమస్యాత్మక ప్రాంతాలపై

దృష్టి కేంద్రీకరించండి

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కృషిచేయండి: ఎస్పీ

విశాలాంధ్ర -తిరుపతి: సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి చంద్రగిరి పోలీసులను అప్రమత్తం చేశారు. ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వాటిపై దృష్టి కేంద్రీ కరించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలని ఆయన పోలీ సులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో పలు రికార్డులు కేసులు వివరాలను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2022-2023 వ సంవత్సరంతో పోలిస్తే నేరశాతం 26 శాతం తగ్గిందని ఇందుకు కృషిచేసిన డి.ఎస్.పి డాక్టర్ యశ్వంత్, సిఐ కె. రాజశేఖర్ ను అభినందించారు. వారి పరస్పర సహకారంతో నేరశాతం తగ్గింది అన్నారు. అలాగే శాంతిభద్రతల విషయంలో కూడా ఎక్కడ మేజర్ సంఘటనలు జరగకుండా పటిష్టంగా విధులు నిర్వహించినట్లు తెలి పారు. ఎన్నికలు రానున్నాయని చంద్రగిరి నియోజక వర్గం రాజకీయంగా చాలా సున్నితమైన ప్రాంతం కావ డంతో ఎన్ని కలు, పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాం ఛనీ య పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు.

2లో

భారత రాజ్యాంగాన్ని

మనువాదుల నుండి కాపాడుకుందాం

------ మతోన్మాద బిజెపిని ఓడిద్దాం.... దేశాన్ని కాపాడుకుందాం ------

విశాలాంధ్ర - తిరుపతి : భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో మతోన్మాద బిజెపిని ఓడిద్దాం దేశాన్ని కాపాడు కుందాం అనే అంశం మీద నగరంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు మేధావులు దళితులు ముస్లిమ్స్ క్రైస్తవులు మతాధిపతులు కవులు కళాకారులతో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని బిజెపి మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలను కాపాడుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఐలు జిల్లా నాయకులు చల్లా వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు రాఘవ శర్మ, భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ పి అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రమాదంలో పడింది 10 సంవత్సరాలుగా చాలా తీవ్రమైన ప్రమాదాన్ని ప్రజలు ఎదుర్కొంటున్నారని బావ ప్రకటన స్వేచ్ఛను ఒంగోలు తొక్కుతున్నారని అందులో భాగంగానే పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు బిజెపి అధికారులకు వచ్చినప్పటి నుండి ఈ ప్రమాదం ముంచుకు వస్తుందని ఉప్పెనల ఈ ప్రమాదం వస్తుందని ఇటీవల జరిగిన జరుగుతున్న పరిణామా లను చూస్తుంటే భయం వేస్తుందని బాధ వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతం పేరుతోనూ దేవుడి పేరుతోనూ మతాధిపతుల ఏకపక్షంగా మేము చెప్పిందే శాసనం నిర్ణయాలకు ఎవరు అడ్డు వచ్చినా వారికి అడ్డుకట్ట వేస్తాం అని ఒక అహంకర పూరిత విధానంను అనుసరిస్తున్నారు.నరేంద్ర మోడీ గుజరాత్ లో ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు హిందూ ముస్లిం క్రైస్తవ మధ్య తగాదాల సృష్టించి 2000 మందిని ముస్లింలను ఊచకోత కోశాడని , ప్రధానమంత్రి అయినాక కార్మిక హక్కు లను కాలరాస్తున్నాడని సంఘాల పెట్టికోవడానికి సమస్యలు

2లో

అయోధ్యకు లక్ష శ్రీవారి లడ్డూలు

- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

తిరుమలలో ఫిబ్రవరి 3 నుండి 5 వరకు ధార్మికసదస్సు

విశాలాంధ్ర - తిరుమల : ధర్మ ప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుమలలో దేశంలోని ప్రముఖ పీఠాధి పతులు, మఠాధిపతులు, ధార్మిక సంస్థలతో సదస్సు నిర్వహిం చనున్నట్లు టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. అయోధ్యలో 22వ తేదీ శ్రీ రామచం ద్రులవారి విగ్రహ ప్రతిష్ఠ, శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా భక్తులకు 25 గ్రాముల బరువు గల ఒక లక్ష లడ్డూలను శ్రీవారి ప్రసాదంగా అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. తిరుపతిలోని అలిపిరి సప్తగోప్రదక్షిణ మందిరంలో జరుగుతున్న శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమంలో పాల్గొనే భక్తులు తిరుమలలో రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూ లైన్‌లో టికెట్ (రూ.300/-) కొనుగోలుచేసి

2లో

తిరుమల టీ దుకాణాల్లో

మట్టి గ్లాసులు

డయల్ యువర్ ఈవోలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై భక్తుల ప్రశంసలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల పర్యావరణ పరిరక్షణలో భాగంగా టీ దుకాణాల్లో మట్టి గ్లాసులు వినియోగించేలా అవగాహన కల్పిస్తామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఇందులో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానాలిచ్చారు.

ప్రసాద్ - హైదరాబాద్‌ప్రశ్న : 300 రూపాయల క్యూలైన్ లో దర్శనానికి వెళ్ళాము. ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వచ్చింది. నడక మార్గాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయండి. వెండి వాకిలి వద్ద తోపులాట అధికంగా జరుగుతోంది. శ్రీ బేడీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద మెట్లు దిగే క్రమంలో జారిపడే ప్రమాదం ఉంది. ఈవో : అధికారులు సమన్వయం చేసుకొని క్యూలైన్ లో భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చర్యలు చేపడుతున్నారు. వెండి వాకిలి వద్ద నెమ్మదిగా వెళ్లాలని భక్తులకు సూచనలు ఇస్తున్నాం. నడకమార్గాల్లో గ్లోబల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మూడు ప్రథమ చికిత్స కేంద్రాలు ఉన్నాయి. శ్రీ బేడీ ఆంజనేయస్వామి ఆలయం మెట్ల వద్ద జారకుండా తగిన ఏర్పాట్లు చేస్తాం. దీప్తి - రాజమండ్రి ప్రశ్న : డిసెంబరు నెలలో దాతల విభాగంలో బ్రేక్ దర్శనం బుక్ చేసుకున్నాం. తుఫాన్ కారణంగా రాలేకపోయాము. తిరిగి దర్శనం కల్పించండి. ఈవో: మీకు ఫోన్ చేసి వివరాలు తీసుకొని తిరిగి దర్శనం ఏర్పాటు చేస్తాం.

2లో

అయోధ్యకు లక్ష శ్రీవారి లడ్డూలు

(మొదటి పేజీ తరువాయి) శ్రీవారిని దర్శించుకునే అవకాశం కలి స్తున్నామన్నారు. ధనుర్మాస కార్యక్రమాల ముగింపులో భాగంగా జనవరి 15వ తేదీ తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ప్రాం గణంలోని పేరేడ్ మైదానంలో సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు "శ్రీ గోదా కళ్యాణం" వైభవంగా నిర్వహిస్తామన్నారు. శ్రీవారి భక్తులు టిటిడి పేరిట ఉన్న నకిలీ వెబ్‌సైట్ల కారణంగా మోసపోకూడదనే ఉద్దేశంతో టిటిడి అధికారిక వెబ్‌సైట్ "ఎవబుర్యౌఖుఅుఎం.ఖుజా.ౡశీజ.అఅ లో మాత్రమే ఆర్జితసేవలు, దర్శనం, విరాళాలు, వసతి బుక్ చేసుకోవాలని భక్తులను కోరడమైనది. తిరుమలలో జనవరి 16వ తేదీ కనుమ పండుగ సందర్భంగా శ్రీవారి పార్వేట ఉత్సవం, జనవరి 25న శ్రీరామకృష్ణతీర్థ ముక్కోటి వైభవంగా నిర్వహిస్తామన్నారు. డిసెంబరు నెలలో నమోదైన వివరాలు ఎలా ఉన్నాయి .డిసెంబర్ నెలలో 19:16 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్న భక్తులు దర్శించుకు న్నారు .హుండీ కానుకల ద్వారా రూ. 116.73 కోట్ల రాబడి సమ కోరింది. 1.46 కోట్ల లడ్డులు విక్రయించారు. అలాగే అన్నప్రసా దంలో 40.77 లక్షల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. కళ్యాణ కట్టలో 6.87 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సిఈ నాగేశ్వ రరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

మట్టి గ్లాసులు

(మొదటి పేజీ తరువాయి) ఆనంద్ - చెన్నై ప్రశ్న : సీనియర్ సిటిజన్ల వయోపరిమితిని 65 ఏళ్ల నుండి 60 ఏళ్లకు తగ్గించండి. ఈవో : పరిశీలి స్తాం. కిరణ్ - హైదరాబాద్ ప్రశ్న : శ్రీవారి సేవ వెబ్సైట్లో లడ్డు ప్రసాద సేవ బుక్ చేసుకునే అవకాశం ఉందా? ఈవో : లడ్డూ ప్రసాద సేవ ప్రస్తుతానికి లేదు. శ్రీమతి అనూరాధ - నాయు డుపేట ప్రశ్న : తిరుమలలో పావురాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ కారణంగా శ్వాస సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. శ్రీవారి చరిత్రపై పుస్తకాలను అందుబాటులో ఉంచండి. ఈవో: తిరుమలలోని టీటీడీ పుస్తక విక్రయశాలల్లో తిరుమల శ్రీవారి గురించిన పలు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పావురాల సమస్యను పరిశీలి స్తాం లలిత - కర్నూలు ప్రశ్న : 300 రూపాయలు టికెట్ బుక్ చేసుకుని దర్శనానికి వచ్చాము. సర్వదర్శనం భక్తులను, మమ్మల్ని కలిపి ఒకటేసారి వదలడం వల్ల క్యూలైన్ లో తీవ్ర ఇబ్బందులు పడ్డాము. ఈవో: వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1లో 300 రూపాయలు దర్శనం టికెట్లు కలిగిన భక్తుల క్యూలైన్, సర్వదర్శనం భక్తుల క్యూలైన్ కలుస్తుంది. క్యూలైన్ లో ఇబ్బందులు లేకుండా చూస్తాం. శ్యాంప్రసాద్ - హైదరాబాద్ ప్రశ్న : వైకుంఠ ద్వార దర్శనం టికెట్లు ఆన్లైన్ లో సరిగా బుక్ కాలేదు. ఈవో : మొత్తం 6.47 లక్షల మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. 2.25 లక్షల టికెట్లను ఆన్లైన్లో భక్తులు బుక్ చేసుకొని దర్శనానికి వచ్చారు. ఎలాంటి ఇబ్బందులు లేవు. జగన్ - హైదరాబాద్ ప్రశ్న : వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు బాగున్నాయి. అంజనాద్రి కాటేజీలో గీజర్ పనిచేయలేదు. అన్నదానంలో పరిశుభ్రత సరిగా లేదు. వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయలేదు. ఈవో: గీజర్ల సమస్యను పరిష్కరిస్తాం. అన్నదానంలో పరిశుభ్రతను పెంచేలా సిబ్బందికి సూచనలు ఇస్తాం. వైకుంఠ ద్వార దర్శనం రోజుల్లో వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయలేదు. సాధారణ రోజుల్లో వీరికి ప్రత్యేక క్యూలైన్ ఉంటుంది. మహేష్ - మహబూబ్ నగర్ ప్రశ్న : జీఎన్‌సీలో గది తీసుకున్నాము. కాషన్ డిపాజిట్ తిరిగి రాలేదు. ఈవో : ఒక వారం రోజుల్లో కాషన్ డిపాజిట్ తిరిగి భక్తుల ఖాతాకు జమ అవుతుంది. ఒకవేళ ఫేస్ రికగ్నిషన్ సరిగా లేకపోతే సమస్య వస్తుంది. మీతో మాట్లాడి కాషన్ డిపాజిట్ తిరిగి వచ్చేలా చూస్తాం. నాగేశ్వరరావు -హైదరాబాద్ ప్రశ్న: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మోహినీ అలంకారంలో అమృతకలశం అలంకరించడంలేదు. ఈవో : ఈ విషయాన్ని ప్రధానార్చకులు, జీయ్యంగార్ల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

దృష్టి కేంద్రీకరించండి

(మొదటి పేజీ తరువాయి) జిల్లా స్థాయి అధికారులైన మా నుంచి సబ్ డివిజనల్ అధికారి, సీఐ, కిందిస్థాయి సిబ్బంది అందరూ సమన్వయంతో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రయత్నించాలని ఆదేశించారు. పోలీస్ యాక్ట్ అమలుపరచి నోటిఫికేషన్ వచ్చిన రోజు నుంచి పోలింగ్ అయ్యేం తవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బైండోవర్ కేసులు ఎప్పటి నుంచి తీసుకోవాలి, అనుమానిత వ్యక్తులు కదిలికలు గుర్తిస్తూ వారిని కట్టడి చేయాలని సూచించారు. ఇక్కడి సిబ్బంది కూడా సమర్థవ ంతంగా పనిచేస్తున్నట్లు కితాబు ఇచ్చారు. ప్రమాదాలకు నివారణకు మా వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే జాతీయ రహదారిపై ఎక్కువ ప్రమా దాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాహన దారులు పరిమిత వేగంతో వెళ్లి సురక్షి తంగా గమ్యం చేరాలని తెలిపారు. దాబాల వద్ద భోజనాలకు వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణం అవుతున్నట్లు తమకు సమాచారం అందిందని అలాంటి పరిస్థితులు కూడా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. సివిల్ తగాదాల విషయంలో పోలీసుల పాత్ర ఉండదని ఈ విషయంలో గొడవలు తలెత్తకుండా రెవిన్యూ పరంగా పరిష్కరించుకోవాలని కోరారు. శాంతిభద్ర తలు సందర్భంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారన్నారు. డి.ఎస్.పి డాక్టర్ టి.డియశ్వంత్, సిఐ రాజశేఖర్, ఎస్ఐలు హిమబిందు, రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

మనువాదుల నుండి కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి) చెప్పుకోవడానికి స్వేచ్ఛగా మాట్లాడుకోవడానికి అవకాశం లేని విధంగా చేస్తున్నారన్నారు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్లను తీసుకుని వచ్చి కార్మికుల గొంతుపై కత్తి పెట్టారని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన చెప్పిన మాట మా తాత మా నాయన మా కుటుంబం నుంచి నేను వచ్చానని నేను ప్రధానమంత్రి అవడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నాకు అవకాశం దక్కిందని చెప్పిన నరేంద్ర మోడీ ఈరోజు ఆ భారత రాజ్యాంగాన్ని తప్పు అంటున్నాడు అని రాజ్యాంగాన్ని తిరగరాయాలని రాజ్యాంగ హక్కులన్నిటిని తుంగలో తొక్కుతున్నాడు అన్ని కులాలు మతాల హక్కుల్ని లౌకిక వాదాన్ని మట్టు పెడుతున్నాడు. భారతదేశంలో 140 కోట్ల జనాభా పెరుగుతున్నది తొమ్మిది మతాలు మూడువేల కులా లు 25 వేల ఉపకులాలు భిన్న సంస్కృతులు భిన్న సంప్రదాయాలు కలగలి పిన భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం అటువంటి భారతదేశాన్ని నేడు కులాల వారిగా మతాలవారీగా ప్రాంతాలవారీగా విభజించి పాలించే కార్యక్రమం ఈ మతో న్మాదం బిజెపి నరేంద్ర మోడీ పాలన లో విభజించి పాలిస్తున్నారని అన్నారు. ప్రశ్నించే వారి మీద మేధావుల మీద ఈ మనువాదులు దాడి చేస్తున్నారని అందుకు నిదర్శనమే పక్కనే ఉన్నటువంటి బెంగళూరు ప్రాంతంలో లంకేష్ పత్రిక అధినేత గౌరీ లంకేష్ ను ఈ మతోన్మాద దుండగులు తుపాకీతో కాల్చి చంపిన ఘటన మనమందరం చూసామని అన్నారు. ఉపా చట్టాన్ని తీసుకుని వచ్చి ఈ బీజేపీ ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించిన తమ హక్కుల గురించి ఎవరు మాట్లాడినా మాట్లాడిన అందరి మీద ఉపా చట్టం ద్వారా దేశద్రోహ కేసులు పెడుతున్నారు. ఒలంపిక్స్ లో కూడా ఈ మతోన్మాదం కాలు పెట్టి ఈ మధ్యకాలంలో రెజ్లర్లు సైతం బ్రిడ్జ్ భూషణ్ శరన్సింగ్ బిజెపి కేంద్రమంత్రి చేసినటువంటి లైంగిక దాడిని ఖండించాలని ఢిల్లీ నగరంలో పోరాటం చేసి ఈ మతోన్మాది బిజెపి ప్రభుత్వం మాకు ఎలాంటి న్యాయ ము చేయదని తాము దేశం కోసం పోరాడి గెలిచి సాధించినటువంటి మెడల్స్ మొత్తం గంగా నదిలో వేయడానికి సైతం సిద్ధపడ్డారు అంటే ఈ బీజేపీ దేశానికి ఖ్యాతిని తెచ్చే వారి పట్ల కూడా ఎంత నీచంగా వ్యవహరిస్తుందో మనందరికీ స్పష్టంగా అర్థమవుతుందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన నరేంద్ర మోడీ ఇప్పటికీ కూడా నోరు మెదపలేదంటే కనీసం ఆ ప్రాంతానికి వెళ్లి చూసి రావడం లేదంటే ఈయనకు మహిళ పట్ల ఏ విధమైన గౌరవం ఉందో స్పష్టంగా అర్థమవుతుందన్నారు భరతమాత భారతదేశ నా జన్మభూమి భారతీయ సోదరీమణులందరూ చెప్పే నరేంద్ర మోడీ బేటి పడావో బేటి బచావో అనే నినాదాలు మొత్తం కూడా పేరుకే తప్ప ఆచరణలో భరతమాతను భారతదేశంలోని ఆడబిడ్డలను మనుషులుగా కూడా చూడని మనుధర్మ సిద్ధాంతాన్ని ముందుకు తేవడానికి ఈరోజు అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నది ఈ బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కాబట్టి ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో దేశంలోని మేధావులు కవులు కళాకారులు విద్యార్థులు మహిళలు సామాజిక కార్యకర్తలు అందరూ ఏకమై ఈ నరేంద్ర మోడీని గద్దె దింపాలి నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దిగితేనే భారత రాజ్యాంగాన్ని హక్కులను కాపాడుకోగలమని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రూపాల్లో నాశనం చేసిన బిజెపిని వ్యతిరేకించకుండా వంతపడుతున్న వైయస్సార్సీపి తెలుగుదేశం జనసేన పార్టీలు ఆలోచించాలని తెలిపారు మద్దతిస్తే రాష్ట్రానికి ద్రోహం చేసినటువంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నం పెంచలయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్మాట్ కృష్ణ ప్రసాద్, బెల్లంకొండ సురేష్ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు వి సి కె పార్టీ నాయకులు రమేష్ బీఎస్పీ నాయకులు జై చంద్ర రచయిత గౌగు చింతల గోవిందయ్య, డీఎంసీ భాస్కర్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

మాటను నిలబెట్టుకున్న నాయకుడు

సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ విశ్వసనీయతను చాటుకుంటూ నూతన ఏడాది సందర్భంగా "వైయస్సార్ పెన్షన్ కానుక" పెంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కె చెల్లిందంటు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండలం కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి అధ్యక్షతన వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ పింఛన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఏడాది సందర్భంగా 'వైయస్సార్ పెన్షన్ కానుక' ను అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పెంచిన పింఛన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.3,000కి పెంచిన నేపథ్యంలో ఊరురు వాడలా ఉత్సాహంగా సంక్రాంతి సందర్భంగా వేడుకలు చేసుకుంటున్నారు, జనవరి 1వ తేదీ నుంచి సత్యవేడు నియోజకవర్గం లో ఏడు మండులాలవారీగా మొదలయ్యే పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీ దాకా పూర్తి పండుగ వాతావరణంలో నిర్వహిచాలన్నారు, ఇందులో భాగంగా గోవిందప్ప నాయుడు కండ్రిగ పంచాయతీ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, వెస్ట్ వరత్తూరు పంచాయతీలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లహరి, తహసిల్దార్ భార్గవి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, వైఎస్ఆర్సిపి మండలం ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, సురుటుపల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, కే హరిప్రసాద్, బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ బి వెంకటమ్మ, ఉపసర్పంచ్ కె ఎం రాజా , శంకరయ్య యాదవ్, బాల శేఖర్, సర్పంచ్ స్వప్న, సూపర్ డెంట్ త్రివిక్రమ్ రావు, మండల విద్యాశాఖ అధికారులు కే రవీంద్రనాథ్, ఆవుల సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ, శివకుమార్, మునికృష్ణ లు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పరిపుష్టి కోసమే పెరటి కోళ్లు పంపిణీ

-ఎంపీడీవో సురేష్ బాబు

విశాలాంధ్ర-తొట్టంబేడు: మహిళలు ఆర్థిక పరిపుష్టి కోసమే పెరటి కోళ్లు పంపిణీ చేస్తున్నట్లు తొట్టంబేడు ఎంపీడీవో సురేష్ బాబు చెప్పారు. తొట్టంబేడు మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం స్వ యం సహాయక సంఘాల మహిళలకు 60 యూనిట్ల పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో సురేష్ బాబు మాట్లాడుతూ... మహిళలను ఆర్థికంగా పరి పుష్టి చేయడానికి ప్రభుత్వం అనేక రకాల పథకాలను ప్రవేశపె ట్టిందన్నారు. పెరటి కోళ్ల పెంపకం వలన మహిళలు ఆర్థికంగా ముందుకు పోవచ్చు అని చెప్పారు. అదేవిధంగా వెరైటీ కోళ్లు పెట్టే కోడిగుడ్లు తినడం వలన మహిళల్లో రక్తహీనత, అనీమియా వంటి వ్యాధులకు దూరం కావచ్చన్నారు. మహిళలు ప్రభుత్వం ఇస్తు న్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏరియా కో-ఆర్డినేటర్ టి. ధనంజయ రెడ్డి, ఏపీఎం పి.గురుమూర్తి , కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు రేవతి, దుర్గ, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, మంగయ్య, అకౌంటెంట్ సరిత, మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సాగుతోనే భూ ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యం: రంగయ్య



విశాలాంధ్ర - రామచంద్రాపురం : ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలను సాగు చేయడం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యం చక్కగా ఉంటుందని ఎన్ ఎఫ్ ఎం టీ రంగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కుప్పం బాదూరులో ఐ సి ఆర్ పి.సుబ్రమణ్యం రెడ్డి పొలంలో 20 రకాల విత్తనాలను విత్తన శుద్ధి చేసి ఏటీఎం మోడల్లో విత్తనాలను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. భూమిలేని కుటుంబాల్లో కూడా వారి పెరట్లో పెరటి తోటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేయొచ్చని తెలియజేశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల టీం విమల, ఎంటీ రాగమ్మ, ఎల్ టులు లాలమ్మ, ధనంజయులు, ఐ సి ఆర్ పి లు రామయ్య సుబ్రహ్మణ్యం రెడ్డి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

లారీ బస్సు ఢీ - ఇద్దరు మృతి





విశాలాంధ్ర - తిరుపతి: పెళ్లకూరు మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద నేషనల్ హైవే పై శుక్రవారం ఉదయం లారీ, బస్సు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో నలుగురికి గాయాలైనవి. సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని, మృతుడి తోపాటు గాయాలైన వారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాడు ,వివరాల్లోకి వెళ్ళగా సతీష్ గడ్ నుండి తిరుపతి వైపు వెళుతున్న గుప్తా ట్రావెల్స్ బస్సు వేలూరు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న కంకర్ లోడ్ లారీ ఎదురుగా ఢీకొనడతో బస్ డ్రైవర్ దినిష్ ప్రతాప్ సింగ్ (48) అక్కడకక్కడే మృతి చెందినాడు. లారీ డ్రైవర్ రెండు వాహనాల మధ్య ఇరుక్కొని పోవడంతో ఒక కాలు పూర్తిగా కట్ అయ్యి పోయినది, అతనిని క్రేన్ సహాయముతో బయటికి తీసి 108 సహాయముతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేసే సమయంలో అతను మృతి చెందడం జరిగినది, మృతి చెందిన లారీ డ్రైవర్ ఇల్లు పురము కు చెందిన ఇలగ వరబ్ (43)అతనికి భార్య, ముగ్గురు పిల్లలు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

తెలుగుదేశం పార్టీని ఆదరించండి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో కలసి శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డు గాంధీవీధిలో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న బాధలను గురించి వారు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీకాళహస్తిలో రౌడీయిజం, భూ కబ్జాలు, అక్రమాలు పెరిగి పోయాయన్నారు. శ్రీకాళహస్తిలో శాంతియుత వాతావరణం ఉండాలన్నా... అభివృద్ధి పనులు జరగాలన్నా వచ్చే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇంచార్జి మిన్నల్ రవి, తిరుపతి పార్లమెంటు తెలుగుమహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, యూనిట్ ఇంచార్జి షఫీ, ఊహ, జయశ్రీ, కేశవ, సంధ్య, చక్రాల మహేష్, మహేష్, లోకేష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడికి ప్రమాద బీమా అందజేత

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: ఆరు నెలల కిందట జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భవన నిర్మాణ రంగ కార్మికుడు గంగాధర్ కు ఎమ్మెస్ లైఫ్ స్టీల్ సంస్థ శుక్రవారం ప్రమాద బీమా అందజేసింది. తొట్టంబేడు మండలం శేషమ నాయుడుకండ్రిగ గ్రామానికి చెందిన గంగాధర్(55) సుమారు 30 ఏళ్లుగా తాపీ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆరు నెలల కిందట శ్రీకాళహస్తి పట్టణంలోని వీఎంపల్లి సమీపంలో రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో గంగాధర్ కుడికాలుకు తీవ్రం గాయమవడంతో మంచానికే పరిమితమయ్యాడు. దీంతో ఎమ్మెస్ లైఫ్ సంస్థ ప్రతినిధులు స్థానిక హిందుస్థాన్ స్టీల్ అండ్ సిమెంట్ డీలర్ అండ్ ప్రొప్రైటర్ షేక్ ఇలియాస్ బాబు సమక్షంలో గంగాధర్ కు రూ.30 వేలు ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ లైఫ్ స్టీల్ ప్రతినిధులు శ్రీధర్, మణికుమార్, శశి భూషణ్, రామన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారులుగా రాణించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు.ఆడుద్దాం.. ఆంధ్ర క్రీడలో సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయికి రాణించిన క్రీడాకారులకు శుక్రవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో క్రీడా సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని క్రీడా కారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆడుద్దాం.. ఆంధ్ర క్రీడలను ప్రారంభించారని అన్నారు. క్రీడా కారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి ముఖ్యమంత్రికి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. క్రీడా కారులకు క్రీడలతో పాటు క్రీడా సామగ్రి, క్రీడా దుస్తువులను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మండల ఆస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు నియోజకవర్గం స్థాయిలో, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. నియోజక వర్గం స్థాయి నుంచే బహుమతులు అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ. ఈవోపీఆర్డీ లక్ష్మీపతి. ఈవా మణి. సచివాలయ సిబ్బంది. క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు.

సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ ఆవిష్కరణ

విశాలాంధ్ర - యర్రవారిపాళ్యం: తిరుపతి జిల్లా యార్రా వారి పాలెం మండలం లోని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్స్ పాల్ శ్రీమతి బి . టి.శ్రీదేవి పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీ, రవీంద్రనాథ్ రెడ్డి ,మరియు శ్రీ, చెంగాలరాయులు ,సరస్వతి, స్వాతి ఇతర కమిటీ సభ్యులు మరియు బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించడం జరిగింది.సరస్వతీ దేవి అమ్మవారికి హెూమము, అలంకరణ,మరియు పూజా కార్యక్రమములు గౌరవ నీయులు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ,శేఖర్ ,ఉప విద్యా అధికారి శ్రీ,ఆనంద రెడ్డి మరియు మండల విద్యా శాఖ అధికారులు శ్రీ,బాల సుబ్రహ్మణ్యం ,సతీష్ బాబు నిర్వహించారు.కార్యక్రమమునకు మండల ఎంపీపీ శ్రీ,చెంగల రెడ్డి ,సర్పంచ్ శ్రీ,బాలసుబ్రహ్మణ్యం ,ఉప సర్పంచ్ శ్రీ,హేమంత్ కిషోర్ రెడ్డి (సన్నీ),జడ్పీటీసీ శ్రీ,కరుణా కర్ రెడ్డి ,మండల కన్వీనర్ శ్రీ,నాగార్జున రెడ్డి మరియు శ్రీ,రెడ్డెప్ప రెడ్డి ,సిద్ధ రామిరెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసి కార్యక్రమమును విజయవంతం గా చేశారు.

జగన్‌ని నమ్ముకుంటే చెవిలో పువ్వే

- మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ తక్షణమే పరిష్కరించాలి లేకుంటే సమ్మెను ఉద్రిక్తం చేస్తాం

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి.మహేష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరులో ఏపీమున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం స్వతంత్ర సంఘాలు జేఏసీ పిలుపు మేరకు శుక్రవారము పుత్తూరు లో మున్సిపల్ కార్మికులు చెవిలో పువ్వు పెట్టుకొని అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన నిర్వహించారు ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, సీయల్స్, క్యాజువల్ అమలు చేయని మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని తదితర నినాదాలు చేశారు ఈ మున్సిపల్ కార్మికుల సమ్మెను ఉద్దేశించి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు డీ మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సమ్మె చివరి ఆయుధమని, సమ్మెకు వెళుటకు ఈ రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన కారణమని ప్రజలు అనారోగ్యానికి గురైతే దానికి బాధ్యత ప్రభుత్వం వహించవలసి వస్తుందని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికుల 21 డిమాండ్స్ పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం స్వతంత్ర సంఘాల జేఏసీ కోరగా అందులో కేవలం డ్రైవర్స్ అండర్ గ్రౌండ్ వర్కర్స్ మలేరియా వర్కర్స్ కు మెడికల్ అలవెన్స్ వర్తింప జేస్తామని, పర్మినెంట్ చేయమని జీతాల పెంచమని ప్రభుత్వం మొండి వైఖరి వ్యవహరించడంతో తప్పనిసరిగా సమ్మెలకు వెళ్తున్నామని పారిశుద్ధ్య కార్మికుల చేస్తున్న సమ్మెకు ప్రజల సహకరించాలని ఆయన అన్నారు ఈ సమ్మెలో ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న వాటర్ వర్క్స్ లో పనిచేయువారు, పార్క్ సుబ్రపరిచేవారు వారికి జీతాలు పెంచాలని, సమ్మె డిమాండ్ సత్వరమే పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు మున్సిపల్ పాశుద్ధ్య కార్మికుల శ్రమను ఈ రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని ఇకనైనా ఆపి వారిని తక్షణమే పర్మిట్ చేయాలని ప్రభుత్వం పెంచుతున్న అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆప్కాస్ కార్మికులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆప్కాస్ లో ఉన్న పిఎఫ్ సమస్యలు స్థానికంగానే పరిష్కరించాలని మున్సిపల్ కాలనీలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి వర్తింప చేయాలని, సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించకుండా దొడ్డిదారిన పనులు చేయిస్తే సహించేది లేదని, ప్రజల ఆరోగ్యాలే మా క్షేమం అంటూ ప్రతినిత్యం దుర్భరమైన జీవితాలు గడుపుతున్న పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించేలా ఈ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు స్పందించాలని అన్నారు. జనసేన పార్టీ నుండి గోపి రాయులు మద్దతు తెలిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రబాబు, నాయకులు గోపి, కార్మికులు గణేష్ కుమార్, సుమన్ ,నాగ ,సుభాషిని, శరవణ, విజయ్ కుమార్, యాకోబు ,అంకయ్య, గోవింద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

500వ రోజుకు బొల్లినేని అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి మాజీ సర్పంచ్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత బొల్లినేని జగన్నాథంనాయుడు చేపట్టిన అన్నదాన కార్యక్రమం 500వ రోజుకు చేరింది. ఈయన ప్రతి రోజు సగటున 500మందికి తన సొంత సొమ్ముతో అన్నదానం పేదల ఆకలి తీర్చుతున్నారు. వారి అభిమానం చూరగొంటున్నారు. ఈ సందర్భంగా అన్నదానానికి వచ్చిన పేద ప్రజలు మాట్లాడుతూ ప్రతిరోజు తమ ఆకలి తీరుస్తున్న మహోను భావులు బొల్లినేని జగన్నాథంనాయుడుకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని... అదేవిధంగా ఆయన అష్ట ఆయురోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకు న్నారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ 500 రోజులు అన్నదానం పూర్తి చేసుకొని ముందుకు పోతున్నానంటే భగవంతుని ఆశీస్సులు... నియోజవర్గ పేద ప్రజలు సహకారమే కారణమన్నారు.

సీఎంగా జగన్‌ను మరోసారి కోరుకుంటున్నారు

విశాలాంధ్ర - కార్వేటినగరం: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మరోసారి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీరాజపేట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిన్న, ఎంపీటీసీ మురగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ లతబాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి నిలిచారన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మరోసారి జగనన్నను సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడిన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి నాలుగున్నర సంవత్సతరంలో 99 శాతం హామీలను నెరవేర్చారని, రానున్న ఎన్నికల్లో జగనన్నమరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం మహిళలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ మోహన్, జేజేలురెడ్డి, మాసలామణి, కార్యదర్శి కుప్పు, వెల్ఫర్ అసిస్టెంటు రాజ్కుమార్, వలంటీర్లు, పలువురు పాల్గొన్నారు.

బీజేపీతోనే బీసీలకు

సామాజిక న్యాయం

-జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీజేపీతోనే బీసీలకు సామాజిక న్యాయం సాధ్యమని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీలో బీసీలకు న్యాయం జరగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. బీజేసీ బీసీలకు నిరంతరం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూనే ఉందన్నారు. బీసీల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీలకు స్థానం కల్పించారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా బీసీ నేత అని డాక్టర్ చంద్రప్ప గుర్తు చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీల సంక్షేమం పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 7 వ తేదీ ఆదివారం విశాఖపట్నంలో 'బీసీ సామాజిక చైతన్య సభ' ను భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, కేంద్ర మంత్రులు పాల్గొంటారని డాక్టర్ చంద్రప్ప తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర, వైసీపీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి నిరంకుశంగా రాష్ట్రాన్ని ఏలుతున్నారని ఆయన ఆరోపించారు. జగన్ పాలనలో అడుగడుగునా బీసీలు నష్టపోతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 37 శాతం ఉన్న రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కుల గణన పేరుతో మత మార్పిడి చేస్తున్నారన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన అధికారులను ప్రాధాన్యత లేని పోస్టింగుల్లో నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపు కుంటోందన్నారు. ఇప్పటికైనా బీసీల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే వచ్చే ఎన్నికలలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బీసీల భవిష్యత్ కోసం భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించే సభకు బీసీలు, బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని డాక్టర్ చంద్రప్ప కోరారు.

గడ్డంవారిపల్లిలో వై.యస్.ఆర్ క్రాంతి పథకం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలం లోని గడ్డం వారి పల్లి గ్రామపంచాయతీ సచివాల యం నందు నేడు వైయస్సార్ క్రాంతి పథకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైకాపా మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గత ఏడాది ఎన్నికలు ఏప్రిల్ 11, 2019 నాటికి వివిధ బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల కు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో నేరుగా డ్వాక్రా మహిళలకు అందిస్తున్నారు .ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'వైఎస్సార్ క్రాంతి పథకానికి శ్రీకారం చుట్టారు. డ్వాక్రా సంఘాలకు ఉన్న బ్యాంకు రుణాలను నేరుగా వారికే చెల్లిస్తూ వైఎస్సార్ క్రాంతి పథకం తీసుకొచ్చారు. అంతేకాదు త్వరలో వైఎస్సార్ క్రాంతి పథకం వారోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,71,302 లక్షల డ్వాక్రా సంఘాలకు చెందిన 87,74,674 లక్షల మహిళలకు ఆసరా పథకంలో ఆర్థిక సహాయం అందనుం ది.ఎన్నికల నాటికి ఉన్న రుణాలను డ్వాక్రా మహిళలకు చెల్లిస్తామని హామీ ఇచ్చామని.ఇప్పుడు నిలబెట్టుకున్నారని, మహి ళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహిళలకు పీఅండ్‌జీ, హెచ్‌యూఎల్ లాంటి మల్టీనేషనల్ కంపెనీల ద్వారా చేయూత అందిస్తామన్నారు. పసిపిల్లల నుంచి అవ్వల వరకు సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వం అమలు చేస్తుందని కూరపర్తి అంజిబాబు అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ భాగ్యవతి అధ్యక్షత వహిం చారు.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్, మండల పరిషత్ అధ్యక్షులు గాజుల రామ్మూర్తి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, నరసింహ యాదవ్, సుధాకర్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి,వెలుగు ఏ.పి.యం. సర్వత్తమ రెడ్డి,,వై.కా.పా యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య ,వై.కా.పా నాయకులు హరినాథ్,రెడ్డెప్పరెడ్డి,వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నరేన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలంలోని పందిళ్లపల్లి గ్రామపంచాయతీ బాలసముద్రం నందు ఆదివారం 7 జనవరి న జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు గుండ్లూరు తులసి రామ్ తెలియజేశారు. ఈ శిబిరం నందు చిన్న పిల్లలకు పెద్దలకు గ్యాస్ట్రిక్ కి సమస్యలు తలనొప్పి నీరసం మొదటి ఆరోగ్య సమస్యలకు మందులు ఇచ్చి వీటితోపాటుగా మహిళలకు ప్రత్యేకంగా స్త్రీల వైద్యనిపుణులచే వైద్య చికిత్స అందించబడును అని ఆ సంస్థ అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా సహదేవయ్య సుబ్రమణ్యం, నరేష్ , రంజిత్ మనీ పాల్గొన్నారు. కావున చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరుచున్నారు.

నూతన సామాజిక భద్రతా ఫించన్లు పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: నూతనసంవత్సరంలో ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా, మూడువేల రూపాయలకు సామాజిక భద్రత ఫింఛను నగదును పెంచడం జరిగింది అని గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన ఫింఛన్ల నగదు లబ్ధిదారులకు, అందచేస్తూ తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు మద్దతు పలికి తిరిగి మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ని చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, విధేయత కలిగిన తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. యంపిడివో సూర్య అధ్యక్షత వహించగా, గూడూరు ఎయంసి యమునమ్మ ,జడ్పిటీసీ మన్నెం శీనయ్య,వరగలి యంపిటిసి దారా కోటేశ్వరరావు, కమ్మవారిపాళెం సర్పంచ్ చిట్టెటి నారాయణ, ఓడూరు సుబ్రమణ్యం,బూదనం కనపర్తి దిలీప్, మైలాం శ్రీనివాసులురెడ్డి, ఒబ్బాయి శివకుమార్, యనమల అనుదీప్ , కొట్టు అశోక్,పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మను సద్వినియోగం చేసుకోవాలి : సారంగం

విశాలాంధ్ర - గూడూరు : ప్రధాని నరేంద్ర మోదీ రూపొందించిన విశ్వకర్మ పథకాన్ని టైలరింగ్ నేర్చుకున్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సునీత సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి సారంగం సులక్ష్మి తెలిపారు. శుక్రవారం గూడూరు రాజవీధిలోని సునీత సేవా సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సులక్ష్మి మాట్లాడుతూ ప్రధాని మోదీ మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. విశ్వకర్మ పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ఐదు రోజులపాటు శిక్షణతోపాటు స్టైఫండ్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే మూడు లక్షల రూపాయల సబ్సిడీతో కూడిన రుణం మంజూరు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వికషిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర - గుడిపాల : ఈ రోజు చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలోని 189 కొత్తపల్లె గ్రామంలో వికషిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆయుష్మాన్ భవ: సంచార రథం తో పాటు సర్పంచ్ పరెలా డాక్టర్, అగ్రికల్చర్, హౌసింగ్ ఏయి, సెక్రటరీ భారతీ జనతా పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతారాహిత్యంతో

అట్టడుగున రాయలపురం పంచాయతీ

రోగాలతో అల్లాడుతున్న జనం... అయినా పట్టించుకోని పాలకులు

- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: పదవి బాధ్యతలు చేపట్టి నాలుగున్నర ఏళ్ల గడిచాయి అయినా అభివృద్ధి పై మాత్రం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సీతకన్నేశారు. ఆయన బాధ్యతారాహిత్యం కారణంగా చంద్రగిరి మేజర్ పంచాయతీకి పక్కనే ఉన్న రాయలపురం పంచాయతీ అభివృద్ధిలో అట్టడుగున స్థాయికి చేరుకుందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె చంద్రగిరి మండలం, రాయలపురం పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాయలపురం పంచాయితీని ఏళ్ల తరబడి డ్రైనేజీ సమస్య వేధిస్తోందని గ్రామస్తులు పులివర్తి సుధారెడ్డి కి చెప్పారు. దోమలు స్వైరవిహారం చేయడంతో తరచూ రోగాల బారిన పడుతున్నామని అన్నారు. గతంలో రెండు సార్లు పర్యటించి మురుగు కాలువ నీటి సమస్య పరిష్కారించాలని విజ్ఞప్తి చేశాం. అయినా అధికారులు స్పందించలేదు. రాబోయేది తెలుగుదేశం పార్టీనే అని ఖచ్చి తంగా సమస్యకి పులివర్తి నాని పరిష్కారం చూపుతారని ఆమె అన్నారు. సైకిల్ గుర్తు కు ఓటు వేసి పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాషా, జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, లంకెళ్ళ లలిత, సింగు సుధ, సక్కూర ధనంజయ రెడ్డి రామారావు, పాలెం మనో హార్, సుబ్బమ్మ, సునీల్, నాగరాజు నాయుడు, సునీతమ్మ, రాధమ్మ, టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభ ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని ఈ నెల 9వ తేదీ మంగళవారం నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 'రా... కదలిరా' సభ ఏర్పాట్లను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణతో కలిసి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరిశీలి ంచారు. రా... కదలిరా సభ జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చెలికం పాపిరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిజెయం ట్రస్ట్ ఆధ్వర్యంలో మేల్ మరుత్తూరు ఉచిత బస్సులు

విశాలాంధ్ర -గుడిపాల: చిత్తూరు నియోజవర్గం కార్పొరేషన్ 11వ డివిజన్ జోగిల్ కాలనీ గుడిపాల మండలంలోని ఎవిల్ పురం, చిత్తూరు రూరల్ మండలంలోని నాయని చెరువు గ్రామాల్లో ఓంశక్తి భక్తుల కోసం మేల్మల్వత్తూర్ కు బి జె యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ప్రయాణ బస్సులను ట్రస్ట్ అధినేత చెన్నకేశవ నాయుడు ప్రారంభించారు. ఓం శక్తి భక్తుల కోరిక మేరకు ఆహ్వానం మేరకు శుక్రవారం జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మెన్ గురజాల జగన్ మోహన్ తండ్రి సంస్థ నిర్వాహకులు గురజాల చెన్నకేశవులు నాయుడు శక్తి పూజా కార్యక్రమాల్లో పాల్గొని మహిళా భక్తులకు చీరలు పంపిణీ చేశారు, అలాగే సంస్థ తరపున చిత్తూరు కార్పొరేషన్ 13వ డివిజన్ ఉయ్యాలచింత లో ఉచితంగా ఏర్పాటు చేసిన బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఉచిత చీరలు మేల్ మరువత్తూరు యాత్రకు వెళ్లి రావడానికి ఉచిత బస్సులను ఏర్పాటు చేసిన సంస్థ చైర్మన్ గురజాల జగన్ మోహన్ గారికి భక్తులు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బోయకొండ లో ఉచిత అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, శక్తి స్వరూపిణి, అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ వి నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం కార్యక్రమం చేయడం జరిగి ంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వారము ఉచితముగా చిత్తూరు జిల్లా పలమనేరు చెందిన సి ఎస్ నవీన్ కుమార్ అతని మిత్ర బృందం అన్న దాన మునకు కూరగాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వాహణాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీల నిర్వహణకు ఎస్ఎస్ఆర్ రూ.1.50లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో విక్రం టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహణ కోసం ప్రముఖ సంఘ సేవకులు సామాను శ్రీధర్ రెడ్డి శుక్రవారం రూ. 1.50లక్షలు విరాళం అందజేశారు. విక్రం టెన్నిస్ అకాడమీ నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్ ఈ విరాళం స్వీకరించారు. దాత సామాను శ్రీధర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. క్రీడలు ప్రోత్సహించడానికి సామాను శ్రీధర్ రెడ్డి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి రామకృష్ణ, డీఎస్ఎన్ రాజు, దశరథ,దామోదరం,మన్మథరావు,రవి, దనంజయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు త్యాగరాజువీధిలోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా కే. సౌజన్య వ్యవహరించి 5వేలు, విక్టోరియమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు మనపాటి రవీంద్రబాబు ఐదువేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన, కార్యదర్శి ఎస్. లక్ష్మి, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

బీసీ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి: ఉమ్మడి చిత్తూరు జిల్లా బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి తిరుపతిలోని యూత్ హాస్టల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కార్యవర్గ అధ్యక్షులు నీలం నరేంద్రనాథ్, కార్యదర్శి తోకల అశోక్ కుమార్, నెల్లూరు బీసీ ఫౌండర్ పి. అనిల్ కుమార్ తదిత రులు మాట్లాడుతూ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పరస్పర సహకా రమే బీసీ ధ్యేయమని తెలిపారు. బీసీ అభ్యున్నతికి బలిజ ఉద్యోగులు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రవి కుమార్, అమర్ బాబు, లక్ష్మీ ప్రసాద్, ప్రసాద్, చంద్రశేఖర్, శ్రీలక్ష్మి, సత్యనారాయణ, ముని శంకరయ్య, బాలాజీ, మధుసూదన్, జయ ప్రకాష్, శివ కుమార్, వర ప్రసాద్, మోహన్, సురేష్, నర్సింహులు, శ్రీనివాసులు, భాస్కర్, ప్రకాష్, కిషోర్, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న బలిజ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ సమ్మెను పరిష్కరించకపోతే

ప్రభుత్వ పతనం తప్పదు :రాధాకృష్ణ

విశాలాంధ్ర -చంద్రగిరి : అంగన్వాడి సమ్మె రాష్ట్రవ్యాప్తంగా నేటికి 25 రోజులు కావస్తోంది అయినా ప్రభుత్వంలో పరిష్కరించాలన్న తపన కనిపించడం లేదని చంద్రగిరి అంగన్వాడి సమ్మె శిబిరానికి వెళ్లి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ వెళ్లి సంఘీభావంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని జగన్మోహన్ రెడ్డి ముహూర్తంగా వ్యవహరిస్తున్నారని 25 రోజులుగా రాష్ట్రంలో లక్ష ఆరువేల మంది అంగన్వాడీ టీచర్లు రోడ్లపైకి వచ్చి మా సమస్యలు పరిష్కరించమని దశలవాది ఆందోళన చేస్తుంటే శాసనసభ్యుల ఎల్లవద్దకు వెళ్లి మొరపెట్టుకున్న మంత్రులను కలిసి సమస్యను పరిష్కరించమని కోరుకున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గంగా వ్యవహరించడం అహంకార పూరితంగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం చాలా దారుణమని ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని జగన్మోహన్ రెడ్డి ఇంటికి రావడం ఖాయమని అందుకు అంగన్వాడీ టీచర్లందరూ నడుంబిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు సంఘాలు కలిసి ఈరోజు రిలే నిరాహార దీక్షలను విజయవాడలో ప్రారంభిస్తున్నారని అలాగే రేపటి నుండి అన్ని జిల్లాలలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమవుతాయని దానికి ఏఐటిసి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సహాయ కార్యదర్శి సిహెచ్ శివకుమార్ సమితి సభ్యులు మహేంద్ర అంగన్వాడి యూనియన్ నాయకులు నాగరాజమ్మ సుజాత ప్రియదర్శిని గంగాదేవి నందిని వాణిశ్రీ మధుసూదన్ రాజేశ్వరి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు మునిసిపల్ సమ్మె

సమ్మెను ఉధృతం చేయాలన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న మునిసిపల్ సమ్మె మూడవ రోజుకు చేరుకుంది .తిరుపతిలో జరుగుతున్న మునిసిపల్ సమ్మె జరుగుతున్న తీరును ఆయన తిరుపతి నగర నాయకత్వంతో సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి కార్పొరేషన్ పరిధిలో సమ్మె ను ఉధృతి పెంచాలని మిలిటెంట్ పోరాటాలకు సిద్ధపడాలని అప్పుడే ప్రభుత్వం దిగి వస్తుందని మన సమస్యలు పరిష్కారం అవుతాయని కనీస వేతనం 26,000 ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరి ష్కారం కావాలి అంటే విధులు ఆపి పనులు చేయకుండా సాదాసీదాగా కూర్చుంటే అలాంటి సమ్మె నిర్వహిస్తే సరిపోదని దున్నపోతు ప్రభుత్వాన్ని పరుగు తీయించాలంటే మిలిటెంట్ పోరాటాలకు పిలుపునివ్వాలని అంగన్వాడీ నాయకత్వం చేస్తున్న పోరాటం మాదిరిగా శాసన సభ్యులు మంత్రులు ఇండ్ల ముట్టడి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపుని చ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తులసింద్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొరస్వామి తిరుపతి కార్పొరేషన్ నాయకులు మదన్ వంశీ సతీష్ ఇందుమతి అరుణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధం

---- టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ----

విశాలాంధ్ర పుంగనూరు: వైయస్సార్ పార్టీని 2024 ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు ఆయన శుక్రవారం రోజున టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని మండలంలోని మేళం దొడ్డి సింగరగుంట పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. ఆయన ఇంటింటి తిరుగుతూ టిడిపి జాతీయ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలతో మమేకమౌతూ ప్రజలకు వివరించి టిడిపిని గెలిపించుకుంటే ఈ ఆర్గానిటీలో మీకు లభిస్తాయిని పేర్కొనడం జరిగింది అదేవిధంగా గ్రామాల్లో మౌలిక వసతులు పై ప్రజలను ఆరా తీయడం జరిగింది ఎక్కడ చూసినా ప్రజలు సమస్యలు ఉన్నాయని అడుగడుగునా ఆయన దృష్టికి తీసుకుని రావడం జరిగింది టిడిపి ప్రభుత్వం వస్తే గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా మౌలిక వసతులన్నీ ప్రజలకు అందేలాగా గ్రామాల్లో ఉన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించేలాగా కృషి చేయడం జరుగుతుందని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా వైయస్సార్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని పోలవరాన్ని నిర్మించలేకపోయిందని రాష్ట్రానికి పరిశ్రమలు తేలేకపోయిందని ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా కక్ష సాధింపు చర్యలు చేపట్టి ప్రజల్లో రైతులను జైల్లో పెట్టడం తప్ప ఏ ఒక్క అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు పుంగునూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న టిడిపి నేతలపై దాదాపు 600 మంది పై అక్రమ కేసులు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెట్టడం జరిగిందని నేను సైతం 45 రోజులు కడప సెంట్రల్ జైల్లో చైల్డ్ పాపానికి శిక్ష అనుభవించడం జరిగిందన్నారు ఇటువంటి ప్రభుత్వాన్ని మరలా ఎన్నుకుంటే మన రాష్ట్రాన్ని మర్చిపోవాల్సిన అవసరం ఉంటుందని అదే రీతిలో మన ఆస్తులు కూడా లాక్కోవడం జరుగుతుందని పోలీసులు ఫిర్యాదులు చేసిన పోలీసులు ఫిర్యాదులు తీసుకునే పరిస్థితి రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఉండే ప్రసక్తే లేదని తెలియజేశారు ప్రజలంతా 2019లో చేసిన పొరపాటును మరలా 2024లో చేసినట్లయితే మన జీవితాలు బుగ్గిపాలు కావడం జరుగుతుందని అందుకనే అందరూ అప్రమత్తంగా ఉండి వైయస్సార్ పార్టీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ రాయల్ రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు నాయకులు సివి రెడ్డి పోలీసు గిరి మోహన్ రెడ్డి గంగాధర్ రామయ్య ఐ టి డి పి కుమార్ గంగులప్పా రమణ కోలాట రమణ పులి వెంకటరమణ గుర్రప్ప జనసేన నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త చిన్న రాయల్ జిల్లా కార్యదర్శి పగడాల రమణ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ హరినాయక్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చైతన్య బస్సు యాత్ర

విశాలాంధ్ర-తిరుపతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు టిఎన్టియుసి గొట్టుముక్కల రఘురామరాజు గారు ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో కార్మిక చైతన్య బస్సు యాత్ర టెక్కలి నుంచి కుప్పం వరకు జరిగే ఈ బస్సు యాత్ర పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుగుణమ్మ మాట్లాడుతూ ధార్మిక చైతన్య బస్సుయాత్ర టెక్కలి నుంచి కుప్పం వరకు కూడా ఈ బస్సు యాత్ర సాగుతుందని ఈ యాత్ర లో రాష్ట్ర ప్రజలందరూ కూడా పాల్గొని చైతన్య యాత్రకు సంఘీభావం తెలపాలని మరియు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలయికతో తప్పకుండా ఈ చైతన్య యాత్ర తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ,జిల్లా, కార్పొరేటర్,నగర పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మరియు తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమము తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కరాటే చంద్ర ఆధ్వర్యం లో జరిగినది. ముఖ్య అతిధి గా సుగుణమ్మ పాల్గొనింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆర్. సి. మునికృష్ణ, బుల్లెట్ రమణ, చినబాబు, మహేష్ యాదవ్, మునిశేఖర్ రాయల్, టిఎన్టి యుసి నాయకులు లక్ష్మీపతి నాయుడు, ఆముదాల తులసి, జనార్దన్ రాయల్, రెడ్డప్ప నాయుడు, గంధం బాబు, రాజయ్య విశ్వనాధం, అశోక్, సుబ్బారావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

కళాశాల స్థలం కబ్జా చేస్తే జైలుకే

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రహరీ నిర్మిస్తాం

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: కళాశాల స్థలం కబ్జా చేస్తే జైలుకు పంపుతామని... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మిస్తామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్థలం ఆక్రమణలను వ్యతిరేకిస్తూ శుక్రవారం కళాశాల ప్రాంగణం సమీపంలో టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీకాళహస్తిలో రౌడీయిజానికి... అరాచరకాలకు... జరిగే కబ్జాలకు మరొక పరాకాష్ట బాలికల జూనియర్ కళాశాల స్థలం ఆక్రమించడం అన్నారు. ఈ బాలికల జూనియర్ కళాశాల 6.67ఎకరాల విస్తీర్ణం లో ఉందన్నారు. ఇందులో చాలా భాగం ఆక్రమణకు గురైందన్నారు. 2018లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యులుగా ఉన్నపుడు కళాశాల స్థలం కాపాడుకోవాలనే ఆశయంతో ప్రహరీ నిర్మాణం కోసం రూ.2కోట్లు మంజూరు చేయించారన్నారు. ఆ నిధులతో ప్రహరీ నిర్మాణ పనులు కూడా అప్పట్లో ప్రారంభించారన్నారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోవడం... వైసీపీ అధికారంలోకి రావడంతో అధికార పార్టీ నాయకులు కమీషను కోసం కాంట్రాక్టరును బెదిరించి ప్రహరీ నిర్మాణ పనులు ఆపేశారన్నారు. ప్రహరీ నిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ప్రస్తుతం ఉండేది నమ్మకం లేదన్నారు. ఆ నిధులు కూడా అధికార పార్టీ నేతలు కాజేసి ఉండవచ్చని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. ఇపుడు ఈ కళాశాల స్థలాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అనుచరులైన గోరా, సలీంతో పాటు మరికొందరు కలసి ఆక్రమించడానికి పథకం రచించి చదును చేశారన్నారు. కళాశాల స్థలంలో ఎకరా స్థలం కబ్జా చేయడానికి ముహూర్తం పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. ఇదెక్కడి అన్యాయమని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. ఇది ఎవడబ్బ సొమ్మని... ఇది ప్రభుత్వ సొమ్ము అని ఆయన అన్నారు. కబ్జాకు ప్రయత్నించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. కళాశాల పక్కనే ఉన్న కమ్మ సంఘం భవనం పక్కనే ఉన్న స్థలం కూడా తాజాగా ఆక్రమించి పూజలు చేశారన్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. వంద రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కబ్జా చేసిన వారిని ఎవరనీ వదలి పెట్టమన్నారు. తాము న్యాయం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. బాలికల కళాశాలలో సుమారు 250 మంది పేద పిల్లలు చదువుతున్నారని... ఈ స్థలం ఆక్రమిస్తే వారి భవిష్యత్తు ఏం కావాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాల స్థలం ఆక్రమించే వారిని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ప్రోత్సహించడం బాధాకరమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల కళాశాల పరిసరాలు చాలా అధ్వానంగా మారాయని... విద్యార్థినులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అయినా ఎమ్మెల్యే బియ్యపు మధు స్పందించక పోవడం బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాలికల కళాశాలలో కార్పోరేట్ స్థాయిలో వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా కళాశాల స్థలం కబ్జా గురించి రాసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, చెంచయ్యనాయుడు, గుమ్మడిపూడి దశరథాచారి, కాసరం రమేష్, మిన్నల రవి, వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను అడ్డుకున్న అంగన్వాడి కార్యకర్తలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గత 25 రోజులుగా అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు, తమ డిమాండ్ల సాధన కొరకు సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు శుక్రవారం సత్యవేడు శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం పర్యటనలో భాగంగా మార్గమధ్యలో అడ్డుకున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ చెందిన ఐ సి డి ఎస్ లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు 11 డిమాండ్లతో గత నెల 12వతేదీ సమ్మె ప్రారంభించారు, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వారి యొక్క సమస్యలపై ఎక్కడికక్కడ నిరసనలు తెలుపుతూ వారు వేదన వెల్లబుచ్చుకుంటున్నారు, మా డిమాండ్లు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేని వేడుకొనగా 'నాదంటూ ఏమీ లేదు అది ఉందంటే 'రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమంటూ తెలిపారు. సుమారు 97 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీ యూసీ అనుబంధం) ఆధ్వర్యంలలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు నుంచి నగరిలో మున్సిపల్ కార్మికులు అంబేద్కర్ విగ్రహం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ ఆఫీసు ముందర ధర్నా చేయడం జరిగింది. నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సమ్మెలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి,, మున్సిపల్ కార్మికుల ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ను వెంటనే అమలు చేయాలని, ఇప్పటివరకు ఇస్తున్న 6000 రూపాయలు హెల్త్ అలవెన్సోతో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, మున్సిపల్ కార్మికులలో ఒకరు చనిపోతే అదే ఉద్యోగాన్ని అదే కుటుంబాల ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దిగిచ్చే వరకు మున్సిపల్ సమ్మె కొనసాగుతుందని కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరి ంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు మేటర్నరీ లీవ్ ఇవ్వాలని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ కార్మికులకు రాజకీయ వేధింపులు మానుకోవాలని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఈ కార్యక్రమంలో, ఏఐటియుసి సీనియర్ నాయకులు వేలన్, బాషా మునస్వామి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి శేఖర్ చిన్ను రాస, నాయకులు రాము సతీష్ సుబ్రమణ్యం రాజేంద్ర మురుగమ్మ పార్వతి మోహన కాంచన వెంకటమ్మ ఎల్లమ్మ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

సి ఏ ఎస్ పదోన్నతుల కోసం ఎస్వీయూ అసోసియేట్ ప్రొఫెసర్లు నిరీక్షణ

విశాలాంధ్ర- తిరుపతి: యు జి సి నిబంధనల ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి పదోన్నతులు చేపట్టాలి కానీ గత రెండు సంవత్సరాలుగా కొంతమంది అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పించాల్సి ఉన్నా ఎస్వీయూ అధికారులు మాత్రం ఆ పని చేపట్టడం లేదు ఈ విషయమై కొంతమంది అసోసియేట్ ప్రొఫెసర్లు గత వైస్ ఛాన్సర్ను మరియు రిజిస్ట్రార్ ను కలిసి పదోన్నతులు కల్పించాలని పలుమార్లు విన్నవించడంజరిగింది. కానీ గత వైస్ ఛాన్సర్ పదోన్నతుల కోసం చర్యలు తీసుకోలేదు ప్రస్తుత వైస్ ఛాన్సర్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి గారి దృష్టికి ఈ విషయాన్ని కొంతమంది అధ్యాపకులు తీసుకురావడం అయినది ఇప్పటివరకు పదోన్నతులకు సంబంధించి కొంతమందికి సంబంధించిన పదోన్నతులు కార్యక్రమాలు గతంలో మొదలుపెట్టిన ప్రస్తుతం ముందుకు సాగడంలేదు కారణం గత పదోన్నతలు జాబితాకు కొత్తగా మరి కొంత మందిని చేర్చవలసినదిగా ఇన్చార్జి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సుందరవల్లి గారు ఆదేశించడం అయినది కొత్తవారిని కలుపుకుంటే సిఏఎస్ మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కావున కొంతమంది అసోసియేట్ ప్రొఫెసర్లు సి ఏ ఎస్ గురించి ఆందోళనలో ఉన్నారు ఆంధ్రప్రదేశ్లోని మిగతా అన్ని విశ్వవిద్యాలయాల్లో క్రమం ప్రకారం అధ్యాపకుల పదోన్న తులు జరుగుతున్నాయి పేరు ప్రఖ్యాతలు ఉన్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మాత్రం అలా జరగడం లేదు ఈనెల సిఏఎస్ జరగకపోతే త్వరలో ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తోంది అందువల్ల సి ఏ ఎస్ ఆగిపోయే ప్రమాదంఉందికాబట్టి ఎస్వియుఅధికారులు తక్షణంతగుచర్యలుతీసు కునిగతరెండు సంవత్సరాలుగానష్టపోయినఅసోసియేట్ ప్రొఫెసర్లకు న్యాయం చేయవలసినదిగా కోరుతున్నారు

అధిక మామిడి దిగుబడి కి మంచి మందులను స్ప్రే చేయాలి

ఉద్యానవన శాఖ అధికారిణి : శైలజ

విశాలాంధ్ర - పాకాల : మామిడి తోటల్లో అధిక దిగుబడి సాధించడానికి మంచి మందులను స్ప్రే చేయాలని ఉద్యానవన శాఖ అధికారిణి శైలజ తెలిపారు. శుక్రవారం పాకాల మండలం లోని మోగరాల గ్రామపంచాయతీలో మామిడి తోటలను శైలజ పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం తోతాపూరి ,ఖాదర్ వంటి రకాలలో మాత్రమే కొంతమేర పూత రావడం గుర్తించామన్నారు. రాత్రి ,పగటి ఉష్ణోగ్రతల మధ్య తేడా 10 డిగ్రీల కంటే తక్కువగా ఉన్నప్పుడు పూత వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అదే తేడా పగలు, రాత్రికి మధ్య తేడా 10 డిగ్రీల కంటే ఎక్కువ అయినప్పుడు మొగ్గ చిగురుగా మారే అవకాశం ఏక్కువగా ఉండి చిగుర్లు రావడం జరుగుతుందన్నారు. పూత అంతా ఒకేసారి రావడానికి పొటాషియం నైట్రేట్ మల్టీకే (13 : 0 : 45)- 10 గ్రా, బోరాన్ ఒక గ్రా , మోనోక్రోటో పాస్ 1.6 మి. లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచ్చికారి చేస్తే పూత అంతా ఒకేసారి వచ్చే అవకా శం ఉండటమే కాక వచ్చిన పూత నాణ్యంగా ఉండి మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు మామిడి తోట మొదటి స్ప్రేలో పైరేత్రాయిడ్స్ వాడటం వలన తేనె మంచి పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని కావున పైరేత్రాయిడ్స్ మందులు వాడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం కార్వేటి నగరం గ్రామానికి చెందిన భూపతి రాజు వసంతమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వందమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ శని ఆదివారాల్లో కూడా పుట్టినరోజు, పెళ్లి రోజున ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు సత్యం చేసుకోవచ్చని ఒక ప్రకటన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాణిక్య, దేవిక, టిటిడి సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదలు వైద్యచికిత్సకు దూరం కాకూడదనే

జగనన్న ఆరోగ్య సురక్ష

- ఏవీఎం బాలాజీ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద వర్గాలు వైద్య చికిత్సకు దూరం కాకూడదనే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేస్తున్నట్టు నాగలాపురం మండలం సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి గుర్తు చేశారు.శుక్రవారం ఆంబాకం సచివాలయ పరిధిలోని పుదుకుప్పం జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఎంపిటిసి సర వన అధ్యక్షతన,ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ మాధవి పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన ఇటువంటి కార్యక్రమాలను చూడలేదన్నారు .నిరుపేదలు వ్యాధులకు గురైతే ఏ ఆసుపత్రికి వెళ్లాలో,వైద్య చికిత్స తదితర వివరాలు తెలిసేవి కావన్నారు.అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే పేదల సంక్షేమం కోసం అనేక విన్నుతన కార్యక్రమాలను ప్రవేశపెట్టిన విషయాన్ని ప్రస్తావించారు.ఈ నేపథ్యంలోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్న ఉద్దేశంతో ప్రస్తుతం ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.తదనంతరం వైఎస్ఆర్ కంటి వెలుగు పథకంలో ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పలువురికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం జగనన్న సురక్ష శిబిరాన్ని సందర్శించి రోగులు పొందుతున్న వైద్యాన్ని పరిశీలించారు.కాగా పుదుకుప్పంలో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి 303 మంది రోగులు పాల్గొన్నారు.వీరిని దాసు కుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ గుణశేఖర్ ఆధ్వర్యంలో తిరుపతి ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు స్పందన,జనరల్ మెడిసిన్ శ్రీకాంత్ తదితరుల బృందం పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇందులో మహిళలు 148 మంది,పురుషులు 145,విద్యార్థులు 10 మంది, కంటి పరీక్షలు 18 మంది,కంటి అద్దాలు ఐదు మందికి ఇచ్చినట్టు పంచాయతీ సెక్రటరీ మాధవి పేర్కొన్నారు.సురక్ష శిబిరంలో రోగులకు అవసరమైన బిపి,చక్కెర వ్యాధి వంటి వాటికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్టాల్లో వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు.దీంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మరో స్టాల్లో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ రవి, దాసుకుప్పం పీహెచ్సీ ఎంఎహెచ్ఈవో సుబ్రహ్మణ్యం,ఆరోగ్య పర్యవేక్షకులు నాగజ్యోతి, ఫార్మాసిస్టు భార్గవి,ఎంఎల్హెచ్పి మహాలక్ష్మి, ఏఎన్ఎంలు సుమలత, స్వాతి, లావణ్య,లతాదేవి,ఇంద్రాణి,సరస్వతి, ఆశా వర్కర్లు విజయ నిర్మలమ్మ,లలిత,మునికుమారి,రేవతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని 29 ఏ చింతమాకులపల్లి నందు నేడు జగనన్న సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కులపతి అంజిబాబు వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రవిచంద్ర రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్, స్థానిక తహసీల్దార్ మాధవరాజు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 29 ఏ చింతమకులపల్లి సర్పంచ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ రెడ్డి రూపేష్, డాక్టర్ మహమ్మద్, 104 సిబ్బంది చౌడేపల్లి పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్విరామంగా 30 రోజులు కొనసాగుతుందని ఎవరికైనా ఎటువంటి జబ్బులు ఉండను ప్రత్యేక చికిత్స అందిస్తామని ఈ అవకాశాన్ని ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని అంజిబాబు కోరారు.

కుష్టు వ్యాధి పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : వైద్యాధికారి ఆధ్వర్యంలో కడపనత్తం గ్రామం నందు సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ ఇంటింటి సర్వే చేపట్టి కుష్టు వ్యాధి గురించి అవగాహన శుక్రవారం కల్పించడం జరిగినది. శరీరంపై నొప్పి, నవ్వ,లేని దళసరి రాగి రంగు కలిగి న మచ్చలు ఉన్నచో వైద్యాధికారి దగ్గర చూపించుకోవాలని మరియు జ్వరములు నివారణ పరిసరముల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు స్కూల్ నందు వ్యక్తిగత శుభ్రత చేతుల శుభ్రత పోషకాహారము యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం వైద్య సిబ్బంది పాల్గొన్నారు

చేనేత రంగాన్ని సంరక్షించుకుందాం

-ఆప్కో మాజీ డైరెక్టరు మిద్దెల హరి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చేనేత రంగాన్ని సంరక్షించుకుందామని ఆప్కో మాజీ డైరెక్టరు మిద్దెల హరి పిలుపునిచ్చారు. చేనేత కార్మిక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ వారు ముద్రించిన 2024 సంవత్సరం క్యాలెండర్ ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ... చేనేత కార్మికులు ఐక్యమత్యంగా ఉండా లన్నారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని సాధించుకో వాల న్నారు. ఇక కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు, ప్రదాన కార్యదర్శి జి షణ్ముగ వర్మ మాట్లాడుతూ చేనేత కార్మిక యూనియన్ కు చేనేత కార్మికులందరూ మద్దతు తెలిపి, ఐక్యమత్యంతో తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు. చేనేత కార్మిక యూనియన్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకటముని మాట్లాడుతూ... 33ఏళ్లుగా చేనేత ల కోసం పనిచేస్తున్న సంఘం చేనేత కార్మిక యూనియన్ అని తెలి పారు. ఈ సందర్భంగా భాస్కరపేట, పద్మశాలి పేట, సింగ మాల లో గల చేనేత సమస్యలపై చర్చ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గంజి మునెయ్య, బి. ప్రభాకర్ బి. వాసు, నెల్లూరు రాఘవులు, ఏ. వాసు, యన్. రవి, కన్నా వెంకటే శ్వర్లు, ఛల్లా సుధాకర్, నున్నా సుధాకర్, చెన్నయ్య, గోపి, శ్రీకాళహస్తి పరిధిలోని పద్మశాలిపేట,భాస్కరపేటచెందినచేనేతకార్మికులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం నేడు పెంచి ఇస్తున్న పెన్షన్

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :సత్యవేడు నియోజకవర్గ వరదయ్యపాలెం మండలంలో ఈరోజు శుక్రవారం రెండు గంటలకు వరదయ్యపాలెం ఎంపీడీవో కార్యాలయం ఆవరణ వద్ద నందు నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం మరియు పెంచిన ఇస్తున్న వైయస్సార్ పెన్షన్ కానుకను సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారులిఅవ్వ తాతల వికలాంగుల వితంతువుల సంతోషమైన జీవితం గడపడమే లక్ష్యంగా వారి జీవన ప్రమాణంలో మార్పు తీసుకువచ్చే విధంగా వైయస్సార్ పెన్షన్ కానుకను నేడు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3000 రూపాయలకు పెన్షన్ కానుకను రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ భర్త దామోదర్ రెడ్డి,మాట్లాడుతూ పెన్షన్ కానుక పథకంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ వరకు పెన్షన్ సొమ్మును పెంచుతూ పోయినట్టు గుర్తు చేశారు.అలాగే రేషన్ కోసం రేషన్ షాపుల వద్ద పడి కాపులు కాకుండా ఇండ్ల వద్దకే డోర్ డెలివరీ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆసరా,చేయూత వంటి వినూత్న పథకాలు అమలు చేయడం వల్ల అర్హులందరూ లబ్ధి పొందుతున్నట్టు ఆమె చెప్పారు.వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, మాట్లాడుతూ మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో అందిస్తున్న 3000 రూపాయలు పెన్షన్ సొమ్ము ఇతర రాష్ట్రాల్లో లేదన్నారు.తదనంతరం పలువురు నూతన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పెన్షన్ సొమ్ము అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలోశ్రీకాళహస్తి బోర్డ్ మెంబర్ పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,వైస్ ఎంపిపి బొప్పన పద్మావతి,జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చిన్నా, వినోద్ యాదవ్, యస్ సి సెల్ కన్వీనర్ బందిల సురేష్, పాల సుబ్రమణ్యం రెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు చంద్ర రెడ్డి, సర్పంచులు,దుడ్డు వేణు,వీరభద్రం,జ్యోతి, పాండురు ఎంపిటిసి , చిన్న పాండురు శ్యామల సుబ్రమణ్యం, తొండురు రమణయ్య, శివ, ఎంపిడిఒ సుబ్రమణ్యం రాజు, తహశీల్దార్ గౌరీ శంకర్, సింగిల్ విండో ప్రెసిడెంట్ హరిబాబు రెడ్డి, నాగార్జునరెడ్డి, షన్ముగం, సాయిబాబా, సీనియర్ అసిస్టెంట్ మురళి కృష్ణ, చిరంజీవి, వక్ఫ్ బోర్డు అబ్దుల్లా, సర్పంచ్ జ్యోతీ, కాంబాకమ్ సర్పంచ్ దీప, శ్రీధర్ రెడ్డి సచివాలయం సిబ్బంది , వాలంటీర్స్ మరియు గృహ సారథులు, పాల్గొన్నారు..

నేడు శ్రీ శక్తి పీఠంలో సువాసనీ పూజ

విశాలాంధ్ర- రామచంద్రాపురం : మండలంలోని రాయల చెరువు కట్టపై ఉన్న శ్రీ శక్తి పీఠం లో శనివారం మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి 38వ జన్మదిన సందర్భంగా 2000 మంది మహిళలతో శక్తిపీఠంలో ద్విసహస్ర సువాసనీ పూజ కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మీడియాతో వారు మాట్లాడుతూ గత సంవత్సరం 37వ జన్మదిన సందర్భంగా వెయ్యి మంది మహిళలతో ఈ పూజ చేశామని, ఈ సంవత్సరం రెండువేల మంది మహిళలతో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పూజ నిర్వహిస్తున్నామని ఇప్పటికే ఈ పూజ కోసం వచ్చే మహిళలకు అని ఏర్పాటు చేశామన్నారు. మహిళలు అందరు ఎరుపు చీరలో వచ్చి కరోనా నిబంధనలు పాటించాలన్నారు. పూజలో పాల్గొన్న భక్తులకు చీర పసుపు కుంకుమ గాజులు అందిస్తున్నామన్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో వచ్చే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు

విశాలాంధ్ర - సదుం : సదుం పంచాయతీ పరిధిలో 643 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరైనట్లు వైద్యాధికారిని గిరీష శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సదుం సచివాలయం-1 ఆరోగ్యశ్రీ కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి కొత్తగా 643 కార్డులు మంజూరయ్యాయని ఆమె పేర్కొన్నారు. వీటిని సదుం ఎంపీటీసీ శివే పల్లె ఆనంద చేతులమీదుగా అందజేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నీలకంఠ, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లకు అవగాహన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు, వెంకటగిరి, సుళ్ళూరుపేట నియోజకవర్గాల ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సెక్టార్ ఆఫీసర్లకు వారి విధులపై గూడూరు డిఎన్ఆర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని రిటర్నింగ్ ఆఫీసర్లు నిర్వహించారు. రిటర్నింగ్ ఆఫీసర్ కోదండరాం మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణలో సెక్టార్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక్కొక్క అధికారికి 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలు కేటాయిస్తారన్నారు. ఎన్నికల్లో పాటించవలసిన నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓలు శ్రీనివాసులు, చంద్ర ముని తాసిల్దార్లు, సెక్టార్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

25వ రోజుకు అంగన్వాడీల దీక్షలు

గొబ్బెమ్మలు, ర్యాలీల నిర్వహణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు వీఆర్‌వి భవనం ఎదుట రూరల్ అంగన్వాడీలు చేపట్టిన దీక్షలు శుక్రవారం 25వ రోజుకు చేరుకున్నాయి. కార్యకర్తలు, ఆయాలు గొబ్బెలతో నిరసన తెలిపారు. రూరల్ పరిధిలో ఇంద్రావతి, అర్బన్ పరిధిలో హెబ్సిబా ఆధ్వర్యంలో డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దీక్షా శిబిరం వద్ద గొబ్బెమ్మలను ఉంచి పాటలు పాడారు. ఆయా కార్యక్రమాలలో సీఐటీయూ నాయకులు జోగి శివ కుమార్, సురేష్, మణి, చంద్రయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు మూలస్థంభాలు పాత్రికేయులు

యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగా రవిరాఘవేంద్ర

విశాలాంధ్ర - గూడూరు : సమ సమాజ స్థాపనకు మూలస్థంభాలు పాత్రికేయులేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగా రవి రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం పెద్ద మసీదు వీధిలోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రెండు వేర్వేరు అసోసియేషన్లను ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ఫోరం తరపున సహకారం అందిస్తామన్నారు. అందరినీ ఒకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కోసం యూనియన్లను ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కత్తిపోటు కంటే కలం పోటు, స్టన్ గన్ కంటే పెన్ గన్ గొప్పవన్నారు. ఇచ్చిన మాట మేరకు ఫోరం తరపున 50వేలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంక్షేమ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. ఫోరం ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాకాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాత్రికేయులు కలిసికట్టుగా ముందుకెళ్లాలని సూచించారు. ఫోరం బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేళ్ల పెంచలయ్య యాదవ్ మాట్లాడుతూ స్వతంత్రంగా ఎదగడం వేరు సమూహంగా ఎదగడం వేరన్నారు. సమూహంగా ఉంటే హక్కులు సాధించుకోగలమన్నారు. విలేకరులు సమాజంలో చోటుచేసుకునే అవినీతి అక్రమాలను ఎలా బయటపెడుతారో అలాగే నీతి నిజాయితీతో సమాజం కోసం పనిచేసే వారిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్. జమాలుల్లా మాట్లాడుతూ ఫోరం ఏర్పడినప్పటినుండి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతోందన్నారు. చైతన్య యాత్రల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలలో రాజకీయ, సామాజిక చైతన్యం కోసం యునైటెడ్ ఫోరం చేసిన కృషి అభినందనీయమన్నారు. స్వార్థ రహిత సేవలు ప్రజల మనసులను ఆకట్టుకుంటాయనడంలో ఎటువంటి సందేహం లేదని ఫోరం సేవలను కొనియాడారు. ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఎం. ప్రభుదాస్ మాట్లాడుతూ వార్తలు, ప్రకటనలు సేకరించే క్రమంలో విలేకరులు నిత్యం పరుగులు తీస్తుంటారని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను సన్మానించేందుకు ముందుకొచ్చిన యునైటెడ్ ఫోరం సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. మెమెంటోలతో పాటు 50వేల రూపాయల నగదును రెండు యూనియన్లకు ఫోరం జాతీయ అధ్యక్షులు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు గూడూరు గోపాల్, సాంబమ్మ, వెంకటేశ్వర్లు, మణి, అయ్యప్ప, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు షేక్. జమాలుల్లా, శివ కుమార్, ఉదత శరత్ యాదవ్, ప్రభుదాస్, పర్చూరు బాలకృష్ణ, సుబ్రమణ్యం, గుమ్మడి అనిల్ కుమార్, భవానీ ప్రసాద్, శశిధర్, యాక్ట్ శ్రీను, సలీం, మంగళపూరు శ్రీనివాసులు, కృపానిధి, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పాల్గొన్నారు.

రోడ్లపై మురుగునీరు- పట్టించుకునే నాధుడు కరువు

విశాలాంధ్ర - పుంగనూరు:- మండలంలోని గోపిశెట్టిపల్లి గ్రామంలో ఇంటింటా టిడిపి కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి గోపిశెట్టి పల్లి గ్రామంలో పర్యటించడం జరిగింది గ్రామంలో ఎక్కడ చూసిన రోడ్లపైనే మురుగునీరు వెళుతుండాన్ని ఆయన పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి నియోజవర్గ పరిధిలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని పదేపదే మీడియా ముందుట చెబుతున్నారు కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడ అభివృద్ధి చేయలేదన్నారు గోపిశెట్టిపల్లిలో ఏ రోడ్డులో చూసిన మురుగునీరు రోడ్డుపైన ప్రవహిస్తూ ప్రజల రాకపోకలుకు ఇబ్బంది కలిగించడంతోపాటు చుట్టుపక్కల నివసిస్తున్న వారి కుటుంబాలు రోగాల బారిన పడడం జరుగుతున్నది అన్నారు గ్రామంలోనే వాలంటీర్ వ్యవస్థ సచివాల వ్యవస్థ ఉన్నప్పటికీ గ్రామాలలో ఆచరణలో పనులు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైనా పై విషయాన్ని గమనించి మురుగునీటిని రోడ్డుపైన పోనీకుండా మురుగునీటి కాలువలు ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్యాన్ని కపాడి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి సమ్మెకు ఆశా వర్కర్స్ యూనియన్ సంఘీభావం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరులో అంగన్వాడీ కార్మికుల సమ్మె నేటికీ 25వ రోజుకు చేరుకుంది ఈరోజు ఏఐటియుసి ఆధ్వర్యంలో గల ఆశా వర్కర్స్ యూనియన్ సమ్మె శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు హేమావతి చాముండేశ్వరులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకపోతే స్కీం వర్కర్స్ అందరు అంగన్వాడీ సమ్మెలో భాగస్వాములు అవుతామని స్కీం వర్కర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా మోసం చేస్తున్నాయని మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలు మాత్రమే, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లకు 6000 మాత్రమే ,ఆశా కార్మికులకు 10,000 మాత్రమే ,అంగన్వాడీ కార్మికులకు 11,500 మాత్రమే ఇస్తున్నారన్నారు, ప్రభుత్వం అందరిని దృష్టిలో ఉంచుకొని జీతాలు పెంపు కార్యక్రమం చేపట్టాలి అని వారు డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మహేష్ మరియుఆశా యూనియన్ జిల్లా నాయకులు ధనలక్ష్మి,మారెమ్మ, లక్ష్మి,శశిరేఖ,తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించి దారి వసతి కల్పించడంలో

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర- సత్యవేడు:ఆక్రమణలను తొలగించి తమ కాలనీకి దారివసతి కల్పించడంలో రెవెన్యూ అధికారులు శ్రీతకన్ను చూపుతున్నట్లు సత్యవేడు మండలం దాసుకుప్పం పంచాయతీ చెన్నేరి దాసరి కాలనీ వాసులు పలువురు ఆరోపిస్తున్నారు.దారివసతి కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యంపై శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ సమావేశంలో దాసరి కాలనీవాసులు కొమరం శ్రీనివాసులు కుమారుడు హేమంత్ కుమార్,వెంకటరత్నం తదితరులు వివరించారు.తమ కాలనీలో దాదాపు 80 కుటుంబాలు నివసిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే సరైన దారి వసతులు లేకుండా ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నామన్నారు.ముఖ్యంగా చెన్నేరి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం పక్కన కనీసం నాలుగు చక్రాల వాహనాలు వెళ్లడానికి కూడా దారి లేకుండా పోయిందన్నారు.కానీ సర్వే నెంబరు 154/1లో ఒక ఎకరా 25 సెంట్లు చుక్కల భూమి ఉందన్నారు.అడంగల్లో సైతం ఈ సర్వే నంబర్లోనే భూమిని బండి బాటక చూపినట్టు చెప్పారు.అయితే ఈ భూమిని చెన్నేరి కాపురస్తులు 10 సెంట్లు,రంగారెడ్డి మరో మూడు సెంట్లు ఆక్రమించుకోవడం వల్ల దారి ఏర్పాటుకు ఇది అడ్డంకిగా మారినట్టు ఆరోపించారు.ఈ భూ ఆక్రమణలను తొలగించి దారివసతి కల్పించాలని గత సంవత్సరం జూన్ లోనే స్పందన ద్వారా జిల్లా కలెక్టర్కు వినతి ఇవ్వడం జరిగిందన్నారు.అయితే ఇంతవరకు సంబంధిత రెవెన్యూ అధికారులు భూఆక్రమణలు తొలగించి తమ కాలనీకి దారివసతి కల్పించలేదు అన్నారు.ఇదేగాక గత ఏడాది దీనిపై గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించగా సర్వేయర్ ద్వారా పూర్తిస్థాయిలో సర్వే చేయించి ఆక్రమణలు తొలగింపుకు నిబంధన మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత తహసిల్దార్కు మార్గ నిర్దేశం చేసిందన్నారు. అయితే కోర్టు ఉత్తర్వులు కూడా ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించి దాసరి కాలనీకి దారి వసతిని కల్పించాలని విన్నవించారు.

మామిడి రైతులకు శిక్షణ సదస్సు

విశాలాంధ్ర - సదుం : సదుం మండలం లో ఈరోజు 05.01.2024 నాడు ఉదయం 10 గంటలకు చౌడేపల్లి ఎంపీడీవో మీటింగ్ హాల్ నందు మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మామిడి లో పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్త లు గురించి రైతులకు చాలా విపులంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీ మధుసూదన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మన గౌరవ పెద్దిరెడ్డి వైసిపి రాష్ట్ర కార్యదర్శి మరియు మండల ఉద్యాన అధికారిని సంతోషి కుమారి, మండల ప్రజాప్రతినిధులు, ఆర్‌బి కే ఇన్చార్జులు మరియు సదుం మండల మామిడి రైతులు పాల్గొన్నారు. పూత నిలబడటానికి అర్క మ్యాంగో స్పెషల్ అనేది ఐ ఐ హెచ్ ఆర్ బెంగుళూరు వారిచే కొత్తగా కనుగొన్నబడిన పోషకం నీ ఒక లీటర్ నీటిలో 8 జిఎంలు కలిపి పిచికారి చేయాలి దశగా పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు మొక్క యొక్క కాండం నుండి చిగురు వరకు తడిచేలా పిచికారి చేయవలెను.

అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల అమలు

---- చిత్తూరు ఎం పి రెడ్డప్ప ----

విశాలాంధ్ర -చిత్తూరు: అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరొక అవకాశం ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ద్వైవార్షిక లబ్ధి కింద సంక్షేమ పథకాల నగదును లబ్ధిదారులకు జమ చేస్తున్నారని చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డెప్ప పేర్కొన్నారు.శుక్రవారం ద్వైవార్షిక నగదు లబ్ది మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి కంప్యూటరు బటన్ నొక్కి వర్చువల్ గా ప్రారంభించగా జిల్లా సచివాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి చిత్తూరు ఎం.పి, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, జెడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్ పర్సన్ భారతి, తదితరులు పాల్గొన్నారు. చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదని ప్రతి సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన వారికి జూన్ జూలై లో, జూలై నుండి డిసెంబర్ వరకు అందించిన పథకాలకు సంబంధించి మిగిలిపోయిన వారికి డిసెంబర్ జనవరి నెలలో లబ్ధి చేకూర్చడం జరుగుతున్నదన్నారుజిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో ద్వైవార్షిక లబ్ధి కింద మొత్తం 2,065 మందికి రూ.3.13 కోట్లు లబ్ధి చేకూరనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి తులసి, బిసి, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు రబ్బానీ భాష, రాజ్యలక్ష్మి, ఈడి బిసి కార్పొరేషన్ శ్రీదేవి, డిఈఓ విజయేంద్రరావ్, డి ఎల్ డి ఓ రవి కుమార్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

" విశాలాంధ్ర " క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ దినపత్రిక విశాలాంధ్ర క్యాలెండర్ ను టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనం వద్ద టీటీడీ జేఈవోలు వీరబ్రహ్మం, సదా భార్గవి లతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ 2 జగదీశ్వర్ రెడ్డి, వీఆర్వో రవి, క్యాటరింగ్ ఆఫీసర్ శాస్త్రి, ఎస్టేట్ ఆఫీసర్ మల్లికార్జున, వీజిఓ నందకిషోర్, తిరుమల, తిరుపతిలో పనిచేస్తున్న విలేకరులు పాల్గొన్నారు.

చీపురు పట్టిన కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : నగర కమిషనర్ అరుణ చీపురు పట్టి వీధులను శుభ్రం చేశారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, కార్పొరేటర్ శశి కుమార్, స్థానిక యువతతో కలిసి శుక్రవారం ఉదయం చిత్తూరు నగరపాలక పరిధిలోని వన్నియర్ బ్లాక్ వీధులను శుభ్రం చేశారు. మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మిక సమ్మె నేపథ్యంలో నగరంలో పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును కమిషనర్ పర్యవేక్షించారు. సందర్భంగా బజారు వీధి, డీఐ రోడ్డు, వన్నియర్ బ్లాక్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో అందుబాటులో ఉన్న వారికి అదనంగా ప్రత్యామ్నాయ విధానాల ద్వారా దినసరి కార్మికులను ఉపయోగించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో డ్వాక్రా సంఘాల నుండి మహిళలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటామన్నారు. నగరంలో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా నగర ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. కమిషనర్ పిలుపుతో స్పందించిన స్థానిక కార్పొరేటర్ శశి కుమార్ తమ వార్డులో స్థానిక యువత ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. వార్డు శుభ్రత కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం, వార్డు కార్యదర్శులు, మేస్త్రిలు పాల్గొన్నారు.

ఊపిరి ఉన్నంత వరకు వైసిపి తోనే ఉంటా

----- పూతలపట్టు ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు -----

విశాలాంధ్ర -చిత్తూరు: ఊపిరి ఉన్నంత వరకు వైసిపి తోనే ఉంటానని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. ఇటీవల ఆయన సర్వేల పేరుతో తనకు పార్టీ అధిష్టానం టికెట్ నిరాకరించిందని, తాను ఏ తప్పు చేయకపోయినా తనకు టికెట్ ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తించింది. ఈ విషయంగా రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇటీవల స్పందిస్తూ జడ్పిటిసిగా గెలవలేని ఎమ్మెస్ బాబును ఏకంగా ఎమ్మెల్యేని చేశామని, దీనిపై ఎమ్మెస్ బాబు ఆత్మ పరిశీల చేసుకోవాలని హితవు పలికిన సంగతి తెలిసిందే . ఈ నేపథ్యంలో శుక్రవారం పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ఒక వీడియోను విడుదల చేశారు. ఇంట్లో తండ్రిని కొడుకు ఏ విధంగా అడుగుతాడో అదే హక్కుతో నేను మాట్లాడాను. వాటిని అందరూ దుష్ప్రచారం చేసారు.నేను ఈ స్థాయిలో ఉన్నానంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ,తండ్రి లాంటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి , ఎంపీ మిథున్ రెడ్డి లేనని , నన్ను గెలిపించిన పూతలపట్టు నియోజకవర్గ ప్రజలే కారణంని. నా ప్రాణం ఉన్నంత వరకు వైఎస్ అర్సిపి పార్టీ కోసమే కష్ట పడతాను, మంత్రి పెద్దిరెడ్డి, సీఎం జగన్ మోహన్ రెడ్డి గార్ల మేలు మరవలేనని వీడియో ద్వారా తెలిపారు.

ప్రతి ఇంటా అభిమానం... లబ్ధిదారుల్లో సంతోషం

గడప గడపలో సంక్షేమ వెలుగులు - చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రతి ఇంటా ఎనలేని అభిమానం.. సంక్షేమ పథకాల లబ్దిదారుల గుండెల్లో నిండుకున్న సంతోషం పల్లెల ప్రగతిపథంతో పెరుగుతున్న ఆదరణ మంగళ వాయిద్యాలు, కర్పూర హారతులతో ఘన స్వాగతాలు.. పార్టీ శ్రేణుల సన్మానాలు, సత్కారాలు, జేజేలు మధ్యన సాగిన గడపగడపకు మహా పాదయాత్రకు పల్లె జనం నీరాజనాలు పలికారు. చంద్రగిరి పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి ఇంటా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ జాబితాను అందించి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. హర్షిత్ రెడ్డి రాకతో ఆ ఇంటి సభ్యులు చిరునవ్వుతో ఆహ్వానిస్తూ సంక్షేమ సారథి వెంట నడుస్తూ మోహిత్ రెడ్డిని తప్పకుండా ఎమ్మెల్యేను చేస్తామని మాట ఇచ్చారు. గడప గడపకు తిరుగుతున్న క్రమంలో కొంత మంది మహిళలు హర్షిత్ రెడ్డిని ఇంటిలోనికి ఆహ్వానించగా కుటుంబీకులతో మమేకమై కష్టాలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేలా శ్రద్ధ తీసుకోవడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హర్షిత్ రెడ్డి రాక కోసం పెద్ద ఎత్తున జనం వేచి చూడటమే కాకుండా పూలపై నడిపించుకుని తీసుకు వెళ్లడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రతి గడపలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుకుందని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి ఇంటా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించడమే కాకుండా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. జగనన్న తమ జీవితాల్లో వెలుగులు నింపితే ప్రాణాలు కాపాడింది మాత్రం చెవిరెడ్డేనని ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని, వాలంటీర్ల వ్యవస్థ వల్ల తమకు సకాలంలో పింఛన్లు, సంక్షేమ పథకాలు అందుతున్నాయని అత్యధిక శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

టీటీడీ ట్రస్టులకు

రూ. 40 లక్షలు విరాళం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: హైదరాబాదుకు చెందిన కె.వి రాజశేఖర్ కు చెందిన జెకెసి ప్రాజెక్టు లిమిటెడ్ సంస్థ ఎస్వీబీసీ ట్రస్టుకు రూ.10 లక్షలు, కొల్లి గోపాలకృష్ణ అన్నదానం ట్రస్టుకు రూ.10 లక్షలు, కొల్లి మాధవ అన్నదానం ట్రస్టుకు రూ.10 లక్షలు, ఢిల్లీకి చెందిన శివంగ్ కౌర్ బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరా ళంగా అందించారు.ఈ మేరకు దాతల ప్రతినిధులు వి.మణిరెడ్డి, తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర కలిసి విరాళం డిడిలను తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి అందజేశారు.

వృద్ధులకు ఆసరాగా ఉండాలన్నదే జగనన్న ధ్యేయం

- ఎంఎల్సీ భరత్

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న వృద్ధాప్య పెన్షన్ల ను వృద్ధులకు ఆసరాగా ఉండేందుకే మూడు వేల రూపాయలకు పెంచడం జరిగిందని చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు (వాసు) మరియు మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సర్కిల్ వద్ద శుక్రవారంబహిరంగ సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ,వారు స్థానిక నాయకులతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని సంవత్సరానికి రెండు వందల యాభై రూపాయలు చొప్పున పెంచుతామని అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచుతూ లబ్ధిదారులకు మూడు వేల రూపాయలు పెన్షన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మురళి , కేశవరెడ్డి, మండల తహసిల్దార్ మురళి, మరియు వైసీపీ నాయకులు తజమ్ముల్ పాషా, అబ్దుల్లా, ఏజాజ్ , యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.